# వినియోగహక్కు

E-mail:
viniyogahakku@gmail.com
ఎడిటర్–డివి. లక్ష్మీనారాయణ
సెల్ - 9948774542

viniyogahakku
consumers news website
www. viniyogahakku.com

డిసెంబరు 2018 గుంటూరు

## హక్కులు పట్టని విద్యుత్ సంస్కరణలు

వచ్చే ఆర్ధిక సంవత్సరానికి ధరల ఉత్తర్వుల కొఱకు విద్యుత్ పంపిణి సంస్ధలు ఏపి విద్యుత్ నియంత్రణా మండలికి ఆదాయ వ్యయాల గణాంకాలతో దరఖాస్తు చేసాయి. తదుపరి నియంత్రణా మండలి బహిరంగ సమావేశాలు నిర్వహించి సలహాలు,సూచనలు స్వీకరిస్తుంది . ఈ సందర్భంగా ఒక విశ్లేషణ. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడు ఉన్నపుడు 1998 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలు ప్రారంభం అయినాగాని ఈ నాటికి వినియోగదారుల హక్కుల అమలు అనేది అందని ద్రాక్షలా, దైవాధీనంగానే కొనసాగుతున్నాయి. 1910 సంవత్సరంలో మన దేశంలో భారత విద్యుత్ చట్టం (ఇండియన్ ఎలక్ట్రిసిటీ యాక్టు) రూపొందించారు.కాల క్రమంలో చట్టంలో అనేక సవరణలు చోటు చేసుకున్నాయి.1950 వరకు విద్యుత్ ఉత్పత్తి ,సరఫరా అంతా ప్రయివేట్ సంస్ధల నిర్వాహణలో ఉండేవి.కొంతకాలం ప్రజా పనుల శాఖ(పిడబ్ల్యుడి) నిర్వాహణలో కొనసాగగా, 1-4-1959 నుండి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలి ఏర్పడింది.అప్పట్లో 2 లక్షల మంది వినియోగదారులు ఉండేవారు.1993 విద్యుత్ సంస్కరణల చట్టం ఏర్పడి అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అందులో

మిగతా 2వ పేజిలో

## గౌరవ పదవుల కోసం పరుగులు వద్దు

మనదేశంలో పాలకులు శాశ్వత పదవులతో కాకుండా గౌరవ వేతనంతో అనేక చట్టబద్ద సంస్ధలకు తాత్కాలిక గౌరవ పదవులు కట్టపెట్టి వ్యవహారాలు చక్కపెడుతున్నారు. ఆర్ధిక భారం తక్కువగా ఉంటుందని ఒక కారణంకాగా, గౌరవ పదవులలో తమకు అనుకూలమైనవారిని కూర్చోపెడితే తమ ఆశయాలకు, ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తారనే దురుద్దేశ్యంతో, వంకర ఆలోచనతో పాలకులు ఈ తాత్కాలిక గౌరవ పదవులు కొనసాగిస్తుంటారు. ఈ పదవులకు వచ్చేవారు సైతం ఎక్కువ శాతం పాలకుల మనసెరిగి వ్యవహరిస్తుంటారు. అందుకే ఈ గౌరవ పదవులకు విధేయ పదవులని మరో పేరుకూడ ఉన్నది.అంటే అందరూ పాలకులకు విధేయులుగా ఉంటారని కాదు. కొంతమంది సమాజానికి సేవచేయాలనే మంచి ఆలోచనతో, సేవాభావంతో ఈ పదవులకు వచ్చేవారు ఉన్నారు.అలావచ్చి పదవికి వన్నె తెచ్చినవారు సైతం ఎందరో ఉన్నారు.

జాతీయ,రాష్ట్ర స్ధాయిలో సమాచార కమీషన్లు,వినియోగదారుల రక్షణ చట్టం క్రింద ఏర్పడిన జిల్లా,రాష్ట్ర,జాతీయ ఫోరాల అధ్యక్షులు,సభ్యులు,రాష్ట్ర,జాతీయ మానవ హక్కుల కమీషన్ల చైర్మన్‌లు,సభ్యులు,రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల ఫోరాల చైర్మన్‌లు,సభ్యులు,విద్యుత్ అంబుడ్స్‌మన్,ప్రెస్ కౌన్సిల్,ప్రెస్ అకాడమిల, ఆర్‌టిసి,వివిధ కార్పోరేషన్‌ల చైర్మన్, సభ్యులు,విజిలెన్స్ కమీషన్‌లు,జిల్లా, రాష్ట్ర స్ధాయి ప్రెస్ అక్రిడిటేషన్ కమిటి సభ్యులు,విద్యుత్ సంస్ధల్లో డైరెక్టరు ,సియండి పదవులు,లోకాయుక్తలు, తదితర అనేక సంస్ధలకు,తాత్కాలిక విచారణా కమీషన్‌లు తదితర 200 దాకా సంస్ధలు కాకుండా రైల్వే, టెలిఫోన్,ఇంకా అనేక ప్రభుత్వ శాఖలు సలహా సంఘాల సభ్యులను గౌరవ హోదాఇచ్చి,గౌరవ వేతనంతో లేదా రోజువారి ప్రతిఫలంతో కొనసాగిస్తారు.పై పదవులకు

మిగతా 3వ పేజిలో

## హక్కులు పట్టని....

1వ పేజి తరువాయి

భాగంగా 1998లో ఏపి విద్యుత్ నియంత్రణా మండలి ఏర్పడింది.అప్పటినుండి రాష్ట్రంలో విద్యుత్ రంగం యావత్తు నియంత్రణా మండలి అజమాయిషి క్రిందకు వచ్చింది.సంస్కరణల్లో భాగంగా విద్యుత్ బోర్డుని 1-2-1999లో విద్యుత్ ఉత్పత్తి,పంపిణి క్రింద రెండు సంస్థలుగా విభజించి విద్యుత్ ఉత్పత్తి సంస్థ (జెన్‌కో),విద్యుత్ పంపిణి సంస్థ(ట్రాన్స్‌కో)గా నామకరణం చేసారు.తదుపరి ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్‌ని టోకుగా విద్యుత్ కొనుగోలుచేసి రిటైల్ పంపిణి సంస్థలకు పంపిణి చేసే సంస్థగా కొనసాగిస్తున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో వినియోగదారులకు రిటైల్‌గా విద్యుత్ పంపిణిచేసే నిమిత్తం ఉత్తర,దక్షిణ,తూర్పు,పడమరల పేరుతో 1-4-2000 సంవత్సరంనుండి నాలుగు పంపిణి సంస్థలను (డిస్కామ్స్) ఏర్పాటు చేసారు.

కాగా,ఈ జెన్‌కో, ట్రాన్స్‌కో, పంపిణి సంస్థలు అన్ని నియంత్రణా మండలి నియంత్రణలో కొనసాగుతున్నాయి. పంపిణి సంస్థలు సంవత్సరానికి ఒక పర్యాయం ఆదాయ వ్యయాలు రూపొందించి నియంత్రణ మండలికి సమర్పించి విద్యుత్ చార్జీల హెచ్చు తగ్గులకు అనుమతి పొందుతాయి. విధానపరమైన నిర్ణయాలన్ని నియంత్రణా మండలి రూపొందిస్తుంది.పంపిణి సంస్థలకు సొంత పెత్తనం ఏమి ఉండదు.పంపిణి సంస్థలు దాఖలుచేసే ఆదాయ,వ్యయాలు పరిశీలించి నిర్ణయం తీసుకునే ముందు బహిరంగ సభలు ఏర్పాటుచేసి నియంత్రణా మండలి ప్రజాభిప్రాయం సేకరిస్తుంది.ఏప్రిల్ 1వ తేదీనుండి అమలులోకి వచ్చేలా మండలి ధరల ఉత్తర్వు (టారిఫ్ ఆర్డర్) జారీ చేస్తుంది.కాలానుగుణంగా నిబంధనలలో మార్పులు చేర్పులు చేస్తుండుంది.విద్యుత్ సరఫరా, విద్యుత్ చార్జీలు,ఇతర సేవల రుసుంలు, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఉత్తర్వులు జారీచేస్తుంది.విద్యుత్ సేవలు ,ధరల విషయంలో తగు సూచనలు సలహాలు ఇచ్చే నిమిత్తం అధికార అనధికారులతో రాష్ట్ర స్థాయిలో ఒక సలహా మండలి ఉంటుంది.ధరల ఉత్తర్వు జారీచేసే సందర్భంగా ప్రతి సంవత్సరం పంపిణి సంస్థల నివేదికలపై ,అభ్యర్ధనలపై వివిధ వర్గాలనుండి మండలి బహిరంగ సమావేశాలు ఏర్పాటుచేసి సలహాలుస,అభ్యర్ధనలు స్వీకరిస్తుంది. 1999 నుండి ప్రతి సంవత్సరం తప్పనిసరి తద్దినంలా వినియోగదారులతో సమావేశాలు మాత్రం నియంత్రణా మండలి క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది.రాష్ట్రం విడిపోయిన తదుపరి రెండు రాష్ట్రాలకు విడివిడిగా రెండు నియంత్రణా మండళ్ళు ఏర్పాటు అయినాయి.ప్రజాభిప్రాయం పేరుతోపెద్దమొత్తం ఖర్చుచేసి బహిరంగ సమావేశాలు ఏర్పాటుచేసి సలహాలు అభ్యంతరాలు స్వీకరించటం ఎక్కువ శాతం మొక్కుబడి తంతుగానే కొనసాగుతుంది. నియంత్రణ మండలి దృష్టి ఎపుడు పంపిణి సంస్థల ఆదాయంపెంచే అంశంపైనే కేంద్రీకరించిఉంటుంది.ఆ క్రమంలో వినియోగదారులకు చట్ట పరంగా లభించిన కొద్దిపాటి హక్కులు,ప్రయోజనాలు హరించుకుపోతున్నాయి.పంపిణి సంస్థల మనుగడ కోసం కొంత కఠినంగా వ్యవహరించటం తప్పనిసరే.అయితే పంపిణి సంస్థల ఆదాయం సక్రమంగా ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీ నిధులు ,ప్రభుత్వ శాఖలు,సంస్థల నుండి రావాల్సిన విద్యుత్ వినియోగ బిల్లుల బకాయిల ద్వారా సమకూరాలి.అలాగే పంపిణి సంస్థల్లో నిర్వాహణ వ్యయంలో అవినీతిని అదుపుచేయటం ద్వారా మరికొంత ఆదాయం పెంచవచ్చు.కాని తద్విరుద్ధంగా ఆ మార్గాలపై అరకొర చర్యలతో సరిపెడుతూ మండలి వినియోగదారుల హక్కులు హరించటం ద్వారా ఆదాయం పెంచేపనిలో నిమగ్నమై ఉంటోంది. విద్యుత్ సేవలు, వినియోగదారుల సమస్యల పరిష్కారం, క్రయ, విక్రయాలు, ఇతరత్రా డబ్బుతో ముడిపడిన అన్ని అంశాలలో అవినీతిని బాగా నియంత్రిస్తే పంపిణి సంస్థల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.కాని నియంత్రణా మండలి పెద్దల ఎవరి హయాంలోను ఆ దిశగా కృషిచేసిన దాఖలా లేదు.అవినీతి అనేది ప్రపంచ వ్యాపితంగా ఉంది.దాన్ని మంత్రం వేసినట్లు ఒకరోజులో మాయమయ్యేది కాదు.కాని కొంతమేర అదుపు చేయాలిగా.అవినీతి అదుపుసైతం సంస్కరణలలో భాగమేగా. మరి అవినీతి అదుపుకి తీసుకున్న చర్యలు ఏమిటో ఎంత వెతికినాగాని కానరావు.మొదటిగా అవినీతికి అవకాశం లేనివిధంగా నిబంధనలు రూపొందించటం,కొనగోళ్ళు, విక్రయాలు, వినియోగదారులకు అందిస్తున్న సేవలు తదితర అన్ని అంశాల్లో గోప్యతకు తావులేకుండా పారదర్శకత ఉండేలా చూడాలి.అందుకు అవరోధంగాఉన్న అంశాలపై దృష్టి చాలించాలి.అందులో భాగంగా విద్యుత్ రంగంలో కొన ఊపిరితో అంపశయ్యపై ఉన్న సమాచార హక్కు చట్టానికి జీవంపోయాలి.ఆ మేరకు వినియోగదారుల ప్రతినిధుల అభ్యర్ధనలు నియంత్రణ కమీషన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.అవినీతికి పాల్పడి సంస్థకు నష్టం కలిగిస్తున్న

మిగతా 3వ పేజిలో

## హక్కులు పట్టని....

2వ పేజి తరువాయి

సంఘటనలపై భాద్యత కలిగిన పౌరులు ఆధారాలతో ఫిర్యాదు చేసినాగాని పట్టించుకునే నాధుడే ఉండరు.ఆ నష్టాలన్ని నిజాయితీగా బిల్లులు చెల్లించే వినియోగదారులే భరించాలి.అలాంటపుడు అవి ఏం సంస్కరణలు? సంస్కరణలు అంటే అవినీతి రహిత సేవలు. పంపిణి సంస్థల అధికారుల అధికార దుర్వినియోగం, ،అవినీతి, నిభంధనల ఉల్లంఘన,సేవలు అందించటంలో, సేవాలోపాల ఫిర్యాదులై పరిస్కారంలో నిర్లక్ష్యం , సమాచార గోప్యత తదితర అన్ని అంశాలు సేవా లోపాలుగా పరిగణించి ,ప్రత్యేకంగా విచారణా సంస్థలు ఏర్పాటుచేసి నిర్ణీత కాలంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవటం జరగాలి. సేవల విషయంలో అయితే పరిహారం చెల్లించటం జరగాలి.కాని అందుకు విరుద్ధ సంస్కరణలు జరుగుతున్నాయి. మొక్కుబడిగా ఫిర్యాదుల పరిస్కారం విషయంలో మాత్రం అనేక అధికారుల అనుకూల నిభంధనలతో అరకొర పరిహారంతో మమ అనిపించేలా కొనసాగిస్తున్నారు. పంపిణి సంస్థలు అందించే సేవలు ,ఫిర్యాదుల పరిస్కారం విషయంలో అంతులేని అవినీతి జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.విద్యుత్ సరఫరాపొంది తదుపరి సేవలు కొనసాగించటానికి అనేక నిభంధనలు అవినీతికి ఆవకాశం ఇచ్చేవిగా ఉన్నాయి.దానిపై వినియోగదారుల ప్రతినిధుల ఆవేదన ,అభ్యర్ధనలు అరణ్య రోదనగానేమిగిలిపోతోంది. సంస్కరణలు ప్రారంభంఅయి 20 సంవత్సరాలు అవుతున్నాగాని నాణ్యమైన సేవలు మాత్రం ఆకాశంలో పరిభ్రమిస్తున్నాయి. చార్జిలు మాత్రం నగటు వినియోగదారుల ఆర్ధిక పరిస్థితులు చిన్నాభిన్నం చేస్తున్నాయి. సంస్కరణలు రాకపూర్వం వినియోగదారులకు ఉన్న కొద్దిపాటి అనుకూల నిభంధనలు సంస్కరణల నేపధ్యంలో కనుమరుగైనాయి. వినియోగదారుల హక్కులకు సంభంధించి నియంత్రణ మండలి నామమాత్రంగా రూపొందించిన అల్ప సంఖ్యలోఉన్న నిభంధనలు అనేకం కాగితాలకే పరిమితమైనాయి. అమలుకి నోచుకోలేదు. ఈ విషయమై వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ప్రతి సంవత్సరం ధరల ఉత్తర్వు సందర్భంగా జరిగే బహిరంగ సభలో పాడిందేపాడరా పాచివళ్ల దానుడా అనే సామెత మాదిరి నియంత్రణా మండలికి విన్నవించుకుంటున్నారు. కాని ప్రయోజనం ఏమిలేదు. వీళ్ళగోల వీళ్ళది వాళ్ళ నిర్ణయం వాళ్ళది.

కాగా ముఖ్యంగా కాలిపోయే విద్యుత్ మీటర్ల,రీ కనెక్షన్ చార్జిల ,మీటర్ల లోపాల కారణంగా వచ్చే అధిక బిల్లుల విషయంలో అంచనాలకు అందనంతగా వినయోగదారులు కోట్లాది రూపాయలు నష్ట పోతున్నారు. వినియోగదారుల సంఘాల ఈ ఆరోపణలు ఎంతవరకు నిజమో తెలుసుకోటానికి అయినా నియంత్రణా మండలి కనీస విచారణ జరపలేదు. కారణం అవన్నీ నిజాలే కాబట్టి.అలాగే విద్యుత్ రంగానికి సంభంధించి అన్ని అంశాలలో మాచార హక్కు వివాదాలను సైతం విద్యుత్ ఫోరాల పరిధిలోకి తేవటానికి నియంత్రణా మండలి నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. మండలి పెద్దల ఉద్దేశ్యంలో సంస్కరణలు అంటే గోప్యతను కాపాడటం, వినియోగదారుల హక్కులు హరించటంగా భావిస్తున్నారు. ఏది ఏమైనా పంపిణి సంస్థల్లో అవినీతిని అరికట్టి, కొనఊపిరితో జీవశ్చవంలా పడిఉన్న సమాచార హక్కు చట్టానికి ప్రాణ ప్రతిష్ఠచేసి, వినియోగదారుల హక్కులు ఆచరణలో అమలు జరిగేలా తగు చర్యలు చేపట్టాల్సిన భాద్యత ఏపి విద్యుత్ నియంత్రణా మండలిపై ఉంది.

## పదవుల కోసం.....

1వ పేజి తరువాయి

సహజంగా పదవి విరమణ చేసిన వారిని నియమిస్తారు.ముఖ్యమైన కొన్ని పదవులకు మాత్రమే ప్రతిపక్ష పార్టి ప్రతినిధి సైతం నియామక కమిటిలో సభ్యునిగా ఉంటారు. అధిక శాతం నియామకాలు అధికారపార్టి ప్రభుత్వమే చేపడుతుంది.

కాగా,మనల్ని వెతుక్కుంటూ ఏదైనా పదవిగాని,బిరుదు లేక ప్రశంస ఆకస్మికంగా,అనుకోకుండా లభిస్తే అందులో సంపూర్ణ ఆనందం ఉంటుంది. అలా కాకుండా అలిగో,యాచించో, సిఫారసుతోనో లేక కొనుగోలుచేసో పొందే బిరుదులు,హూదాలు ఆత్మవంచనతో తాత్కాలిక ఆనందాన్ని మాత్రమే ఇస్తాయి.దేవుడు సిరిసంపదలు, తెలివితేటలు, మంచి జీవితం ఇచ్చింది పదవుల,హోదా, బిరుదుల కోసం బిచ్చమెత్తటానికి, సిఫారసులతో పొందటానికి కాదు.అవి కోనుగోలు చేయటానికి అంతకంటే కాదు.అలాచేయటం తగనిపని. నిజంగా సమాజానికి ఏదైనా మేలు చేయాలనుకుంటే ఎలాంటి పదవులు అక్కరలేదు.ఏ పదవులు,హూదాలు లేకుండానే ఎంతోమంది ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా నిశ్శబ్దంగా ఎంతగానో కనపడకుండా సమాజ సేవ చేస్తున్నవారు ఎందరో ఉన్నారు.లోగడ 40 సంవత్సరాల క్రితం ఏదైనా గౌరవ పదవికి ఎంపిక చేయాలంటే ఆయా రంగాలలో అనుభవం,నిజాయితీ కలిగిఉన్న వారి వివరాలు సేకరించి ప్రభుత్వమే వారివద్దకు వెళ్ళి ఫలనా పదవిని స్వీకరించాల్సిందిగా అభ్యర్ధించేవారు. అంగీకరించకపోతే పెద్ద మనుషులతో సిఫారసు చేయించి మరీ ఒప్పించేవారు.ఆలా ఆరోజుల్లో వివిధ పదవులు వెతుక్కుంటు ఒళ్ళో వచ్చి పడేవి.అపుడు ఆపదవికి వాళు ళ వన్నే తెచ్చేవారు.కాని ఇపుడు ఆ పరిస్థితులన్ని తారుమారు అయినాయి.పలు రకాల గౌరవ

మిగతా 4వ పేజిలో

## పదవుల కోసం.....

3వ పేజి తరువాయి

పదవుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. దాంతో అనారోగ్యకరమైన పోటీ పెరిగిపోయింది. జుగుప్సాకరమైన ఈ పోటీ కారణంగా ఎంపికలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ఫలితంగా అర్హతలు మూలనపడి ఇతర అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దాంతో వేలంపాటలో గెలుచుకున్నవారు పదవులు అందుకుంటున్నారు. గౌరవ పదవులకు ఇలాంటి వాళ్ళ రంగప్రవేశంతో వీళ్ళ ఏలుబడిలో పైసలకి,పైరవీలకి ప్రాధాన్యత ఏర్పడి ధర్మం కుంటిదై,న్యాయం అన్యాయానికి గురయి చట్టం నగుబాట్ల పాలవుతోంది. సహజంగా ఎక్కువ శాతం పదవులు న్యాయ,పరిపాలన శాఖలలో పదవి విరమణ చేసిన వారిని నియమిస్తుంటారు.కొన్ని పదవులకు ఆయా చట్టాలకు అనుగుణంగా ప్రయివేటు వ్యక్తులను సైతం నియమిస్తుంటారు.ఇలా ప్రయివేటు వ్యక్తులు చేపట్టే పదవులు అనేకం రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి.ఈ గౌరవ పదవుల్లో కొన్నింటికి కేవలం హోదా మాత్రమే ఉండగా మరికొన్నిటికి గౌరవ వేతనం సైతం లభిస్తుంది.సహజంగా ప్రయివేటు వ్యక్తులతో నియామకాలు జరిగే అనేక పదవులు గోప్యంగానే జరిగిపోతుంటాయి.అర్హులనుండి దరఖాస్తులు ఆహ్వానించటంగాని అందుకు తగిన విధంగా ప్రచారం చేయటంగాని జరగదు. అంతా ముసుగులో వ్యవహారాలే.అయితే గౌరవ వేతనాలు లభించే అనేక గౌరవ పదవులకు పదవి విరమణ చేసిన వారితోపాటు ప్రయివేట్ వ్యక్తులను సైతం కొన్నిటికి నియమిస్తు ఉంటారు .వాటికి మాత్రం దరఖాస్తులు ఆహ్వానిస్తుంటారు.ఆదికూడ అంతే మొక్కుబడి తంతుగా కొనసాగుతుందనే ఆరోపణలు లేకపోలేదు.

కాగా,వివిధ ప్రభుత్వ శాఖలు,ప్రభుత్వరంగ సంస్థలు వారి పరిధిలో ఆయా రంగాలలో విశేష కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి,వారి కార్యక్రమాలు వివరాలు సేకరించి అవశరం వచ్చినపుడు అర్హతలు పరిశీలించి నేరుగా గౌరవ పదవులకు ఆహ్వానించాలి.అపుడు అర్హతల ప్రాతిపదికగా ఖాలీల భర్తీ అవుతాయి.అలాకాకుండా దరఖాస్తులు, ఆహ్వానించటం దానికి ఎందరో క్యూలో నుంచోపటం,దాంతో అర్హతలను పక్కనపెట్టి ఇతరత్రా అంశాలకు ప్రాధాన్యంఇచ్చి పదవులు కట్టపెట్టడం ద్వారా సమాజానికి ఎనలేని కీడు జరుగుతోంది.కొన్ని పదవులకైతే బహిరంగంగా కనీసం దరఖాస్తులు ఆహ్వానించకుండానే అడ్డదారుల్లో పదవుల సంతర్పణ చేస్తున్నారు.కాగా పదవులపై వ్యామోహంతో కొందరు గౌరవ పదవుల కోసం ప్రాకులాడుతండగా, మరి కొందరు తమ అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించుకోటానికి పరుగులు తీస్తున్నారు.పదవీ విమణకి ముందుగానే కొందరు ప్రస్తుత తమ హోదాకు తగిన గౌరవ పదవుల ఏంఉన్నాయో ఆరాతీయటం ఎలాగోలా పదవ దక్కించుకోవటం జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.రెండు లేక మూడు దశాబ్దాలపాటు ఏదొక శాశ్వత హోదా అనుభవించి వార్ధక్యంలో సైతం అధికార దాహంతో గౌరవ పదవుల కోసం లగెత్తటం చూస్తుంటే అదొక మానశిక వ్యాధిలా కనిపిస్తుంది.అర్హతల ప్రాతిపదికగా గౌరవ పదవులు అలంకరించినవారు చట్టానికి మినహా ఇంక ఎవరికి జవాబుదారి కాదు.ఎవరిని లెక్క చేయాల్సిన అవశరం లేదు.అందుకు నిజాయితీగా నిక్కచ్చిగా వ్యవహరిస్తు గౌరవ పదవులు అలంకరించిన ఎందరో పదవి నిరమణ చేసిన న్యాయమూర్తులు,అధికారులను ఆదర్శంగా తీసుకోవచ్చు. అలాకాకుండా సిఫారసులతో పదవులు చేపడితే ఆ పదవి ప్రసాదించిన వ్యక్తి తాలూక అందరు అతనిపై పెత్తనం చెలాయించేవారే.స్వతంత్ర్యంలేని పదవి దేనికి? ఇక డబ్బు వెదజల్లి పదవి కొనుకోలు చేస్తే ఆ పదవిని వ్యాపారంగా భావించి లాభనస్టాలు బేరీజు వేసుకుని దుకాణం తెరవాల్సి ఉంటుంది.డబ్బు సంపాదించటానికి ఎన్నో చట్ట బద్ధంగా ఎన్నో వ్యాపారాలు ఉన్నాయి.గౌరవ పదవులు వ్యాపారానికి ఉపయోగించుకుంటే చట్టం మాయమై అన్యామే న్యాయమై అరాచకం రాజ్యమేలుతుంది.అసలు శాశ్వత పదవులలో ఉన్నపుడు నిజాయితీగా ఎంతో హుందాగా విధులు నిర్వర్తించిన వారు పలువురు పదవి విరమణ చేసిన తదుపరి ఈ గౌరవ పదవి అధిష్ఠించగానే అవినీతికి,అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కారణం ఆయా చట్టాలలో గౌరవ పదవులలో జొరబడ్డ పెద్దలు అవినీతికి అధికార దుర్వినియోగానికి పాల్పడినాగాని వారిపై ఎలాంటి సివిల్ ,క్రిమినల్ చర్యలు చేపట్టరాదని ఒక రక్షణ నిభంధన తప్పనిసరిగా ఉంటుంది. వారిపై విచారణ జరిపించాలన్నా క్లిష్టమైన విధివిధానాలు ఉంటాయి. సామాన్యుల వల్లకాదు. హైకోర్టు సుప్రీంకోర్టు ద్వారా మాత్రమే వారిపై విచారణకు ఆదేశాలు పొందవచ్చు. అది భారి ఖర్చుతో కూడినపని. ఒక విచారణ జరిగి అవినీతి రుజువు అయినాగాని పదవి నుండి తొలగిస్తారేగాని కేసులు ఉండవు.ఈ కారణంగా ఈ గౌరవ పదవులు చెరపట్టిన పలువురు చట్టాలను నిర్వీర్యం చేస్తుంటారు. అవినీతికి, అధికారదుర్వినియోగానికి రుజువులు ఉంటే ఎలాంటి చట్టపరమైన చర్యలు అయినా తీసుకునేలా వీలు కల్పిస్తే చట్టాలు బతికిపోతాయి.